20)	<u>ఋణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా:</u> **1) శ్రీమతి కుంట వెంకట దుర్గా భాగ్యలక్ష్మి,** భర్త: కె.వెంకట సుబ్రహ్మణ్యం, 23-23-59, శివరావు వీధి, సత్యనారాయణపురం, విజయవాడ-03. **2) శ్రీమతి కుంట వెంకట దుర్గా భాగ్యలక్ష్మి,** భర్త: కె వెంకట సుబ్రహ్మణ్యం, బ్లాక్ నెం.సి08, ఫ్లాట్ నెం.ఎఫ్ 04, 1వ అంతస్తు, జగనన్న నగర్, జక్కంపూడి గ్రామం, విజయవాడ రూరల్. **3) అసిస్టెంట్ కమీషనర్,** సర్కిల్-3, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ. **4) జోనల్ కమీషనర్,** సర్కిల్-11, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ. <u>స్థిరాస్తి వివరములు:</u> <u>షెడ్యూల్-ఏ:</u> కృష్ణాజిల్లా రిజిస్ట్రేషన్, నున్న సబ్-రిజిస్ట్రేషన్, విజయవాడ రూరల్, జక్కంపూడి గ్రామంలో మున్సిపల్ కార్పొరేషన్ సర్వే నెం.268/1, 88/2లో గల ఎకరం 26.33 సెంట్ల భూమి. <u>షెడ్యూల్-బి:</u> వైడ్ రిజిస్టర్ సేల్ డీడ్ నెం. 3000/2022 ప్రకారం: జక్కంపూడి గ్రామం, PMAY(U)-YSR జగనన్న నగర్, సర్వే నెం.268/1, 88/2 లో 430 చ.గ.ల (కామన్ ఏరియాలో కొంత భాగం), బ్లాక్ నెం. సి08, 1వ అంతస్తులో మొత్తం 704 చ॥గ॥ల బ్లాక్ స్థలంలో 22 చ॥గ॥ల అవిభాజ్య వాటా గల భూమిలో గల ఫ్లాట్ నెం.ఎఫ్04 ఈ దిగువ హద్దులలో **<u>సి08 బ్లాక్ హద్దులు:</u> తూర్పు:** బ్లాక్ నెం.సి09, **దక్షిణం:** 9 యం వైడ్ రోడ్, **పడమర:** 9 యం వైడ్ రోడ్, **ఉత్తరం:** బ్లాక్ నెం.సి06. **<u>1వ అంతస్తులోని ఫ్లాట్ నెం.ఎఫ్04 కు హద్దులు</u>: తూర్పు:** ఓపెన్ టూ స్కై, **దక్షిణం:** సి08-ఎఫ్5 ఫ్లాట్, **పడమర:** కారిడార్, **ఉత్తరం:** ఓపెన్ టూ స్కై. **సౌకర్యం-టిడ్కో-హెచ్.ఎల్, బకాయి: రూ.4,56,396/-,** NPA Date: 15-03-2024, **నోటిసు తేది. 07-10-2024**.
21)	<u>ఋణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా:</u> **1) శ్రీమతి ఆకుల మంగ,** భర్త: దుర్గారావు, 56-1-7/3, ఆర్ ఆర్ గార్డెన్స్, పంటకాలువ రోడ్డు, పటమట, విజయవాడ-7. **2) శ్రీమతి ఆకుల మంగ,** భర్త: దుర్గారావు, బ్లాక్ నెం.సి08, ఫ్లాట్ నెం.యస్07, 2వ అంతస్తు, జగనన్న నగర్, జక్కంపూడి గ్రామం, విజయవాడ రూరల్. **3) సూపరింటెంట్, సర్కిల్-3 (రెవెన్యూ),** విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ. **4) జోనల్ కమీషనర్,** సర్కిల్-11, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ. <u>స్థిరాస్తి వివరములు:</u> <u>షెడ్యూల్-ఏ:</u> కృష్ణాజిల్లా రిజిస్ట్రేషన్, నున్న సబ్-రిజిస్ట్రేషన్, విజయవాడ రూరల్, జక్కంపూడి గ్రామంలో మున్సిపల్ కార్పొరేషన్ సర్వే నెం.268/1, 88/2లో గల ఎకరం 31.76 సెంట్ల భూమి. <u>షెడ్యూల్-బి:</u> వైడ్ రిజిస్టర్ సేల్ డీడ్ నెం. 6171/2022 ప్రకారం: జక్కంపూడి గ్రామం, PMAY(U)-YSR జగనన్న నగర్, సర్వే నెం.268/1, 88/2 లో 430 చ.గ.ల (కామన్ ఏరియాలో కొంత భాగం), బ్లాక్ నెం. సి08, 2వ అంతస్తులో మొత్తం 704 చ॥గ॥ల బ్లాక్ స్థలంలో 22 చ॥గ॥ల అవిభాజ్య వాటా గల భూమిలో గల ఫ్లాట్ నెం.యస్07 ఈ దిగువ హద్దులలో **<u>సి08 బ్లాక్ హద్దులు:</u> తూర్పు:** బ్లాక్ నెం.సి09, **దక్షిణం:** 9 యం వైడ్ రోడ్, **పడమర:** 9 యం వైడ్ రోడ్, **ఉత్తరం:** బ్లాక్ నెం.సి06. **<u>2వ అంతస్తులోని ఫ్లాట్ నెం.యస్07 కు హద్దులు</u>: తూర్పు:** కారిడార్, **దక్షిణం:** ఓపెన్ టూ స్కై, **పడమర:** ఓపెన్ టూ స్కై, **ఉత్తరం:** సి08-యస్08 ఫ్లాట్. **సౌకర్యం-టిడ్కో-హెచ్.ఎల్, బకాయి: రూ.3,44,355.86 పై,** NPA Date: 15-03-2024, **నోటిసు తేది. 07-10-2024**.
22)	<u>ఋణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా:</u> **1) శ్రీమతి షేక్ సుహానా,** భర్త:షాజహాన్, 7-6-62, అబ్దుల్ ఖాదర్ వీధి, మహంతిపురం, కె.బి.యన్ కాలేజ్, విజయవాడ-1. **2) శ్రీమతి షేక్ సుహానా,** భర్త: షాజహాన్, బ్లాక్ సి05, ఫ్లాట్ నెం. జి08, క్రింది అంతస్తు, జగనన్న నగర్, జక్కంపూడి గ్రామం, విజయవాడ రూరల్. **3) సూపరింటెంట్, సర్కిల్-3 (రెవెన్యూ),** విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ. **4) జోనల్ కమీషనర్,** సర్కిల్-11, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ. <u>స్థిరాస్తి వివరములు:</u> <u>షెడ్యూల్-ఏ:</u> కృష్ణాజిల్లా రిజిస్ట్రేషన్, నున్న సబ్-రిజిస్ట్రేషన్, విజయవాడ రూరల్, జక్కంపూడి గ్రామంలో మున్సిపల్ కార్పొరేషన్ సర్వే నెం.268/1, 88/2లో గల ఎకరం 31.76 సెంట్ల భూమి. <u>షెడ్యూల్-బి:</u> వైడ్ రిజిస్టర్ సేల్ డీడ్ నెం. 4657/2022 ప్రకారం: జక్కంపూడి గ్రామం, PMAY(U)-YSR జగనన్న నగర్, సర్వే నెం.268/1, 88/2 లో 430 చ.గ.ల (కామన్ ఏరియాలో కొంత భాగం), బ్లాక్ నెం. సి05, క్రింది అంతస్తులో మొత్తం 704 చ॥గ॥ల బ్లాక్ స్థలంలో 22 చ॥గ॥ల అవిభాజ్య వాటా గల భూమిలో గల ఫ్లాట్ నెం.జి08 ఈ దిగువ హద్దులలో **<u>సి05 బ్లాక్ హద్దులు:</u> తూర్పు:** 9 యం వైడ్ రోడ్, **దక్షిణం:** బ్లాక్ నెం. సి09, **పడమర:** బ్లాక్ నెం.సి06, **ఉత్తరం:** ఓపెన్ ఏరియా. **<u>క్రింది అంతస్తులోని ఫ్లాట్ నెం.జి08 కు హద్దులు</u>: తూర్పు:** కారిడార్, **దక్షిణం:** సి5-జి7 ఫ్లాట్, **పడమర:** ఓపెన్ టూ స్పెస్, **ఉత్తరం:** మెట్లు. **సౌకర్యం-టిడ్కో-హెచ్.ఎల్, బకాయి: రూ.3,44,355.86 పై,** NPA Date: 11-11-2021, **నోటిసు తేది. 10-10-2024**.
23)	<u>ఋణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా:</u> **1) శ్రీమతి కూచిపూడి ఝాన్సీ,** భర్త: కె బాల, 45-5-39, బి హెచ్ నగర్, గుణదల, విజయవాడ-4. **2) శ్రీమతి కూచిపూడి ఝాన్సీ,** భర్త: కె బాలా, బ్లాక్ నెం.సి05, ఫ్లాట్ నెం.ఎఫ్ 02, 1వ అంతస్తు, జగనన్న నగర్, జక్కంపూడి గ్రామం, విజయవాడ రూరల్. **3) సూపరింటెంట్, సర్కిల్-3 (రెవెన్యూ),** విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ. **4) జోనల్ కమీషనర్,** సర్కిల్-11, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ. <u>స్థిరాస్తి వివరములు:</u> <u>షెడ్యూల్-ఏ:</u> కృష్ణాజిల్లా రిజిస్ట్రేషన్, నున్న సబ్-రిజిస్ట్రేషన్, విజయవాడ రూరల్, జక్కంపూడి గ్రామంలో మున్సిపల్ కార్పొరేషన్ సర్వే నెం.268/1, 88/2లో గల ఎకరం 31.76 సెంట్ల భూమి. <u>షెడ్యూల్-బి:</u> వైడ్ రిజిస్టర్ సేల్ డీడ్ నెం. 6365/2022 ప్రకారం: జక్కంపూడి గ్రామం, PMAY(U)-YSR జగనన్న నగర్, సర్వే నెం.268/1, 88/2 లో 430 చ.గ.ల (కామన్ ఏరియాలో కొంత భాగం), బ్లాక్ నెం. సి05, 1వ అంతస్తులో మొత్తం 704 చ॥గ॥ల బ్లాక్ స్థలంలో 22 చ॥గ॥ల అవిభాజ్య వాటా గల భూమిలో గల ఫ్లాట్ నెం.ఎఫ్02 ఈ దిగువ హద్దులలో **<u>సి05 బ్లాక్ హద్దులు:</u> తూర్పు:** 9 యం వైడ్ రోడ్, **దక్షిణం:** బ్లాక్ నెం. సి09, **పడమర:** బ్లాక్ నెం.సి06, **ఉత్తరం:** ఓపెన్ ఏరియా. **<u>1వ అంతస్తులోని ఫ్లాట్ నెం.ఎఫ్02 కు హద్దులు</u>: తూర్పు:** ఓపెన్ టూ స్కై, **దక్షిణం:** మెట్లు, **పడమర:** కారిడార్, **ఉత్తరం:** సి5-ఎఫ్1 ఫ్లాట్. **సౌకర్యం-టిడ్కో-హెచ్.ఎల్, బకాయి: రూ.4,25,848/-,** NPA Date: 05-02-2024, **నోటీసు తేది. 10-10-2024**.
24)	<u>ఋణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా:</u> **1) శ్రీమతి నూర్బీ షేక్,** భర్త: తురబలి, 77-145/5-9, పైపుల రోడ్, సుందరయ్య నగర్, అజిత్‌సింగ్ నగర్, విజయవాడ-15. **2) శ్రీమతి నూర్బీ షేక్,** భర్త: తురబలి, బ్లాక్ నెం. సి05, ఫ్లాట్ నెం. జి10, గ్రౌండ్ ఫ్లోర్, జగనన్న నగర్, జక్కంపూడి గ్రామం, విజయవాడ రూరల్. **3) సూపరింటెంట్, సర్కిల్-3 (రెవెన్యూ),** విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ. **4) జోనల్ కమీషనర్,** సర్కిల్-11, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ. <u>స్థిరాస్తి వివరములు:</u> <u>షెడ్యూల్-ఏ:</u> కృష్ణాజిల్లా రిజిస్ట్రేషన్, నున్న సబ్-రిజిస్ట్రేషన్, విజయవాడ రూరల్, జక్కంపూడి గ్రామంలో మున్సిపల్ కార్పొరేషన్ సర్వే నెం.268/1, 88/2లో గల ఎకరం 31.76 సెంట్ల భూమి. <u>షెడ్యూల్-బి:</u> వైడ్ రిజిస్టర్ సేల్ డీడ్ నెం. 6363/2022 ప్రకారం: జక్కంపూడి గ్రామం, PMAY(U)-YSR జగనన్న నగర్, సర్వే నెం.268/1, 88/2 లో 430 చ.గ.ల (కామన్ ఏరియాలో కొంత భాగం), బ్లాక్ నెం. సి05, క్రింది అంతస్తులో మొత్తం 704 చ॥గ॥ల బ్లాక్ స్థలంలో 22 చ॥గ॥ల అవిభాజ్య వాటా గల భూమిలో గల ఫ్లాట్ నెం.జి10 ఈ దిగువ హద్దులలో **<u>సి05 బ్లాక్ హద్దులు:</u> తూర్పు:** 9 యం వైడ్ రోడ్, **దక్షిణం:** బ్లాక్ నెం. సి09, **పడమర:** బ్లాక్ నెం.సి06, **ఉత్తరం:** ఓపెన్ ఏరియా. **<u>క్రింది అంతస్తులోని ఫ్లాట్ నెం.జి10 కు హద్దులు</u>: తూర్పు:** కారిడార్, **దక్షిణం:** సి5-జి9 ఫ్లాట్, **పడమర:** ఓపెన్ టూ స్పెస్, **ఉత్తరం:** సి5-జి11 ఫ్లాట్. **సౌకర్యం-టిడ్కో-హెచ్.ఎల్, బకాయి: రూ.4,46,813.29 పై,** NPA Date: 30-04-2024, **నోటిసు తేది. 10-10-2024**.

మిగతా 7వ పేజీలో

చెరకు ధర టన్నుకు రూ.3,576

ప్రజాశక్తి-ఉయ్యూరు : కేసీపీ చక్కెర కర్మాగారం 2024 2025 సీజన్ కు చెరకు ధర టన్నుకు రూ.3,576 గా ప్ర కటించింది. కర్మాగార ఆవరణలో శుక్రవారం యూనిట్ హెడ్ యలమంచిలి సీతారామ దాస్ అధ్యక్షతన చెరకు రైతుసంఘం నాయకులతో జరిగిన సమావేశములో చెరకు గానుగా ప్రస్తుత సీజన్ కు ధర సబ్సిడీతో కలసి రూ.3,576గా ప్రకటించారు. యాంత్రీకరణకు అనువుగా సాగుచేసిన రైతులకు టన్నుకు రూ.3,676 సబ్సిడీతో కలిపి చెల్లించ నున్నట్టు సీతారామదాస్ ప్రకటించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సెప్టెంబరు నెల లో వచ్చిన అకాల వర్షాలు, వరదలకు నష్టపోయిన రైతులకు చెరకురైతు సంఘం విన్న పము మేర రూ.40.89 లక్షల రూపాయల ఆర్థిక సహాయంగా ప్రకటించారు. రానున్న సీ జను ఈసంవత్సరం నవంబరు నుంచి 2025 సంవత్సరం ఫిబ్రవరి వరకు నాటే చెర కు మొక్క తోటలకు ఎకరానికి రూ.10,000 సబ్సిడీ ఇవ్వ నున్నట్టు తెలిపారు. సబ్సిడీతో పాటు సాంప్రదాయ పద్ధతుల్లో నాటిన చెరకు తోట లకు టన్నుకు రూ.400 లేదా యాంత్రీకరణ అనువుగా వేసిన తోటలకు టన్నుకు రూ.500 సబ్సిడీగా ప్రకటించారు.

డిఎస్‌సిలో శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు డీఎస్సీలో శిక్షణ పొందేందుకు ఈనెల 21 లోపు దరఖాస్తులు చేసుకోవాలని ఏ ఎస్ డబ్ల్యూ ఓ బి మోహన్ రావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆన్లైన్ జ్ఞానభూమి వెబ్సైట్ ద్వారా ఈనెల 21 లోపు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సిక్స్ స్టెప్ వెరిఫికేషన్ కూడా జరుగుతోందని, ఈనెల 27వ తేదీ లోపు నిర్వహించే స్క్రీనింగ్ పరీక్షలో మెరిట్ అభ్యర్థులను అర్హత ప్రకారం డీఎస్సీ ఉచిత శిక్షణకు ఎంపిక చేస్తామన్నారు. మిగిలిన సమాచారం మేరకు జ్ఞానభూమి వెబ్సైట్ చూడాలన్నారు. ఈ అవకాశాన్ని ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

25) ఋణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా: **1) శ్రీమతి భూపతి రమణ,** భర్త: బి మధు, 8-29/1-63, రెల్లి వీధి, కనకదుర్గ గుడి దగ్గర, వించిపేట్, విజయవాడ-1. **2) శ్రీమతి భూపతి రమణ,** భర్త: బి.మధు, బ్లాక్ నెం.సి05, ఫ్లాట్ నెం.ఎస్09, 2వ అంతస్తు, జగనన్న నగర్, జక్కంపూడి గ్రామం, విజయవాడ రూరల్. **3) సూపరింటెంట్, సర్కిల్-3 (రెవెన్యూ),** విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ. **4) జోనల్ కమీషనర్,** సర్కిల్-11, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ.
స్థిరాస్తి వివరములు: షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా రిజిస్ట్రేషన్, నున్న సబ్-రిజిస్ట్రేషన్, విజయవాడ రూరల్, జక్కంపూడి గ్రామంలో మున్సిపల్ కార్పొరేషన్ సర్వే నెం.268/1, 88/2లో గల ఎకరం 31.76 సెంట్ల భూమి. షెడ్యూల్-బి: వైడ్ రిజిస్టర్ సేల్ డీడ్ నెం. 4631/2022 ప్రకారం: జక్కంపూడి గ్రామం, PMAY(U)-YSR జగనన్న నగర్, సర్వే నెం.268/1, 88/2 లో 430 చ.గ.ల (కామన్ ఏరియాలో కొంత భాగం), బ్లాక్ నెం. సి05, 2వ అంతస్తులో మొత్తం 704 చ॥గ॥ల బ్లాక్ స్థలంలో 22 చ॥గ॥ల అవిభాజ్య వాటా గల భూమిలో గల ఫ్లాట్ నెం.యస్09 ఈ దిగువ హద్దులలో **సి05 బ్లాక్ హద్దులు: తూర్పు:** 9 యం వైడ్ రోడ్, **దక్షిణం:** బ్లాక్ నెం. సి09, **పడమర:** బ్లాక్ నెం.సి06, **ఉత్తరం:** ఓపెన్ ఏరియా. **2వ అంతస్తులోని ఫ్లాట్ నెం.యస్09 కు హద్దులు: తూర్పు:** కారిడార్, **దక్షిణం:** మెట్లు, **పడమర:** ఓపెన్ టూ స్కై, **ఉత్తరం:** సి5-యస్10 ఫ్లాట్.
సౌకర్యం-టిడ్కో-హెచ్.ఎల్, బకాయి: రూ.4,42,188.17 పై, NPA Date: 04-10-2024, **నోటిసు తేది. 10-10-2024.**

26) ఋణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా: **1) శ్రీమతి బోస రవణ,** భర్త. రాము, 6-13/5-37, గొల్లపాలెం గట్టు, కోరి సాయిబాబా గుడి, విజయవాడ-1. **2) శ్రీమతి బోస రావణ,** భర్త: రాము, బ్లాక్ సి05, ఫ్లాట్ నెం. ఎఫ్09, 1వ అంతస్తు, జగనన్న నగర్, జక్కంపూడి గ్రామం, విజయవాడ రూరల్. **3) సూపరింటెంట్, సర్కిల్-3 (రెవెన్యూ),** విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ. **4) జోనల్ కమీషనర్,** సర్కిల్-11, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ.
స్థిరాస్తి వివరములు: షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా రిజిస్ట్రేషన్, నున్న సబ్-రిజిస్ట్రేషన్, విజయవాడ రూరల్, జక్కంపూడి గ్రామంలో మున్సిపల్ కార్పొరేషన్ సర్వే నెం.268/1, 88/2లో గల ఎకరం 31.76 సెంట్ల భూమి. షెడ్యూల్-బి: వైడ్ రిజిస్టర్ సేల్ డీడ్ నెం. 4662/2022 ప్రకారం: జక్కంపూడి గ్రామం, PMAY(U)-YSR జగనన్న నగర్, సర్వే నెం.268/1, 88/2 లో 430 చ.గ.ల (కామన్ ఏరియాలో కొంత భాగం), బ్లాక్ నెం. సి05, 1వ అంతస్తులో మొత్తం 704 చ॥గ॥ల బ్లాక్ స్థలంలో 22 చ॥గ॥ల అవిభాజ్య వాటా గల భూమిలో గల ఫ్లాట్ నెం.ఎఫ్09 ఈ దిగువ హద్దులలో **సి05 బ్లాక్ హద్దులు: తూర్పు:** 9 యం వైడ్ రోడ్, **దక్షిణం:** బ్లాక్ నెం. సి09, **పడమర:** బ్లాక్ నెం.సి06, **ఉత్తరం:** ఓపెన్ ఏరియా. **1వ అంతస్తులోని ఫ్లాట్ నెం.ఎఫ్09 కు హద్దులు: తూర్పు:** కారిడార్, **దక్షిణం:** మెట్లు, **పడమర:** ఓపెన్ టూ స్కై, **ఉత్తరం:** సి5-ఎఫ్10 ఫ్లాట్.
సౌకర్యం-టిడ్కో-హెచ్.ఎల్, బకాయి: రూ.4,33,602.99 పై, NPA Date: 04-11-2024, **నోటిసు తేది. 10-10-2024.**

27) ఋణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా: **1) శ్రీమతి మద్దులూరి అరుణ,** భర్త: యం.రమణయ్య, 77-51-1ఏ/34, దేవినేని గాంధీపురం, శాంతి నగర్, పాయకాపురం, విజయవాడ-15. **2) శ్రీమతి మద్దులూరి అరుణ,** భర్త: రమణయ్య, బ్లాక్ నెం.సి05, ఫ్లాట్ నెం.యస్02, 2వ అంతస్తు, జగనన్న నగర్, జక్కంపూడి గ్రామం, విజయవాడ రూరల్. **3) సూపరింటెంట్, సర్కిల్-3 (రెవెన్యూ),** విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ. **4) జోనల్ కమీషనర్,** సర్కిల్-11, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ.
స్థిరాస్తి వివరములు: షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా రిజిస్ట్రేషన్, నున్న సబ్-రిజిస్ట్రేషన్, విజయవాడ రూరల్, జక్కంపూడి గ్రామంలో మున్సిపల్ కార్పొరేషన్ సర్వే నెం.268/1, 88/2లో గల ఎకరం 31.76 సెంట్ల భూమి. షెడ్యూల్-బి: వైడ్ రిజిస్టర్ సేల్ డీడ్ నెం. 4651/2022 ప్రకారం: జక్కంపూడి గ్రామం, PMAY(U)-YSR జగనన్న నగర్, సర్వే నెం.268/1, 88/2 లో 430 చ.గ.ల (కామన్ ఏరియాలో కొంత భాగం), బ్లాక్ నెం. సి05, 2వ అంతస్తులో మొత్తం 704 చ॥గ॥ల బ్లాక్ స్థలంలో 22 చ॥గ॥ల అవిభాజ్య వాటా గల భూమిలో గల ఫ్లాట్ నెం.యస్02 ఈ దిగువ హద్దులలో **సి05 బ్లాక్ హద్దులు: తూర్పు:** 9 యం వైడ్ రోడ్, **దక్షిణం:** బ్లాక్ నెం. సి09, **పడమర:** బ్లాక్ నెం.సి06, **ఉత్తరం:** ఓపెన్ ఏరియా. **2వ అంతస్తులోని ఫ్లాట్ నెం.యస్02 కు హద్దులు: తూర్పు:** ఓపెన్ టూ స్కై, **దక్షిణం:** మెట్లు, **పడమర:** కారిడార్, **ఉత్తరం:** సి5-యస్1 ఫ్లాట్.
సౌకర్యం-టిడ్కో-హెచ్.ఎల్, బకాయి: రూ.4,25,462/-, NPA Date: 04-11-2024, **నోటీసు తేది. 10-10-2024.**

28) ఋణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా: **1) శ్రీమతి దౌపత్రి భాను,** భర్త: డి మస్తాన్ వలి, 16-2-32, లక్ష్మణ్ రావు వీధి, పూర్ణానందపేట, గాంధీనగర్, విజయవాడ-3. **2) శ్రీమతి దౌపత్రి భాను,** భర్త: డి మస్తాన్ వలి, బ్లాక్ నెం.సి05, ఫ్లాట్ నెం.జి07, గ్రౌండ్ ఫ్లోర్, జగనన్న నగర్, జక్కంపూడి గ్రామం, విజయవాడ రూరల్. **3) సూపరింటెంట్, సర్కిల్-3 (రెవెన్యూ),** విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ. **4) జోనల్ కమీషనర్,** సర్కిల్-11, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ.
స్థిరాస్తి వివరములు: షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా రిజిస్ట్రేషన్, నున్న సబ్-రిజిస్ట్రేషన్, విజయవాడ రూరల్, జక్కంపూడి గ్రామంలో మున్సిపల్ కార్పొరేషన్ సర్వే నెం.268/1, 88/2లో గల ఎకరం 31.76 సెంట్ల భూమి. షెడ్యూల్-బి: వైడ్ రిజిస్టర్ సేల్ డీడ్ నెం. 6845/2022 ప్రకారం: జక్కంపూడి గ్రామం, PMAY(U)-YSR జగనన్న నగర్, సర్వే నెం.268/1, 88/2 లో 430 చ.గ.ల (కామన్ ఏరియాలో కొంత భాగం), బ్లాక్ నెం. సి05, క్రింది అంతస్తులో మొత్తం 704 చ॥గ॥ల బ్లాక్ స్థలంలో 22 చ॥గ॥ల అవిభాజ్య వాటా గల భూమిలో గల ఫ్లాట్ నెం.జి07 ఈ దిగువ హద్దులలో **సి05 బ్లాక్ హద్దులు: తూర్పు:** 9 యం వైడ్ రోడ్, **దక్షిణం:** బ్లాక్ నెం. సి09, **పడమర:** బ్లాక్ నెం.సి06, **ఉత్తరం:** ఓపెన్ ఏరియా. **క్రింది అంతస్తులోని ఫ్లాట్ నెం.జి07 కు హద్దులు: తూర్పు:** కారిడార్, **దక్షిణం:** ఓపెన్ టూ స్పెస్, **పడమర:** ఓపెన్ టూ స్పెస్, **ఉత్తరం:** సి5-జి8 ఫ్లాట్.
సౌకర్యం-టిడ్కో-హెచ్.ఎల్, బకాయి: రూ.4,43,665.11 పై, NPA Date: 15-04-2024, **నోటిసు తేది. 10-10-2024.**

29) ఋణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా: **1) శ్రీమతి పడాల అనూష,** భర్త: పి.పాండు రంగారావు, 20-4/1-131డి, సుబ్బరాజు నగర్, కొత్త ఆర్ఆర్ పేట్, విజయవాడ-1. **2) శ్రీమతి పడాల అనూష,** భర్త: పి.పాండు రంగారావు, బ్లాక్ నెం.సి06, ఫ్లాట్ నెం.టి12, 3వ అంతస్తు, జగనన్న నగర్, జక్కంపూడి గ్రామం, విజయవాడ రూరల్. **3) సూపరింటెంట్, సర్కిల్-3 (రెవెన్యూ),** విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ. **4) జోనల్ కమీషనర్,** సర్కిల్-11, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ.
స్థిరాస్తి వివరములు: షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా రిజిస్ట్రేషన్, నున్న సబ్-రిజిస్ట్రేషన్, విజయవాడ రూరల్, జక్కంపూడి గ్రామంలో మున్సిపల్ కార్పొరేషన్ సర్వే నెం. 88/2లో గల ఎకరం 23.88 సెంట్ల భూమి. షెడ్యూల్-బి: వైడ్ రిజిస్టర్ సేల్ డీడ్ నెం. 852/2022 ప్రకారం: జక్కంపూడి గ్రామం, PMAY(U)-YSR జగనన్న నగర్, సర్వే నెం. 88/2 లో 430 చ.గ.ల (కామన్ ఏరియాలో కొంత భాగం), బ్లాక్ నెం. సి06, 3వ అంతస్తులో మొత్తం 704 చ॥గ॥ల బ్లాక్ స్థలంలో 22 చ॥గ॥ల అవిభాజ్య వాటా గల భూమిలో గల ఫ్లాట్ నెం.టి12 ఈ దిగువ హద్దులలో **సి06 బ్లాక్ హద్దులు: తూర్పు:** బ్లాక్ నెం. సి05, **దక్షిణం:** బ్లాక్ నెం. సి08, **పడమర:** ఓపెన్ ఏరియా, **ఉత్తరం:** ఓపెన్ ఏరియా. **3వ అంతస్తులోని ఫ్లాట్ నెం.టి12 కు హద్దులు: తూర్పు:** కారిడార్, **దక్షిణం:** సి6-టి11 ఫ్లాట్, **పడమర:** ఓపెన్ టూ స్కై, **ఉత్తరం:** ఓపెన్ టూ స్కై.
సౌకర్యం-టిడ్కో-హెచ్.ఎల్, బకాయి: రూ.3,40,464.73 పై, NPA Date: 16-04-2024, **నోటిసు తేది. 07-10-2024.**

30) ఋణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా: **1) శ్రీమతి పన్ను తులసి,** భర్త. పి వెంకటేశ్వరరావు, 42-74-5, గంగానమ్మ దేవాలయం దగ్గర, అజిత్‌సింగ్ నగర్, విజయవాడ-15. **2) శ్రీమతి పన్ను తులసి,** భర్త: పి వెంకటేశ్వరరావు, బ్లాక్ నెం.సి06, ఫ్లాట్ నెం.ఎఫ్08, 1వ అంతస్తు, జగనన్న నగర్, జక్కంపూడి గ్రామం, విజయవాడ రూరల్. **3) సూపరింటెంట్, సర్కిల్-3 (రెవెన్యూ),** విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ. **4) జోనల్ కమీషనర్,** సర్కిల్-11, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ.
స్థిరాస్తి వివరములు: షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా రిజిస్ట్రేషన్, నున్న సబ్-రిజిస్ట్రేషన్, విజయవాడ రూరల్, జక్కంపూడి గ్రామంలో మున్సిపల్ కార్పొరేషన్ సర్వే నెం. 88/2లో గల ఎకరం 23.88 సెంట్ల భూమి. షెడ్యూల్-బి: వైడ్ రిజిస్టర్ సేల్ డీడ్ నెం. 5862/2022 ప్రకారం: జక్కంపూడి గ్రామం, PMAY(U)-YSR జగనన్న నగర్, సర్వే నెం. 88/2 లో 430 చ.గ.ల (కామన్ ఏరియాలో కొంత భాగం), బ్లాక్ నెం. సి06, 1వ అంతస్తులో మొత్తం 704 చ॥గ॥ల బ్లాక్ స్థలంలో 22 చ॥గ॥ల అవిభాజ్య వాటా గల భూమిలో గల ఫ్లాట్ నెం.ఎఫ్08 ఈ దిగువ హద్దులలో **సి06 బ్లాక్ హద్దులు: తూర్పు:** బ్లాక్ నెం. సి05, **దక్షిణం:** బ్లాక్ నెం. సి08, **పడమర:** ఓపెన్ ఏరియా, **ఉత్తరం:** ఓపెన్ ఏరియా. **1వ అంతస్తులోని ఫ్లాట్ నెం.ఎఫ్08 కు హద్దులు: తూర్పు:** కారిడార్, **దక్షిణం:** సి6-ఎఫ్7 ఫ్లాట్, **పడమర:** ఓపెన్ టూ స్కై, **ఉత్తరం:** మెట్లు.
సౌకర్యం-టిడ్కో-హెచ్.ఎల్, బకాయి: రూ.4,33,263.44 పై, NPA Date: 16-04-2024, **ది.10-10-2024.**

31) ఋణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా: **1) శ్రీమతి మట్టా జయలక్ష్మి,** భర్త: మట్టా శ్రీనివాస్ రెడ్డి, డి.నెం: 1-4-229-3-5, సూర్య నివాస్, ఆర్.టి.సి వర్క్ షాప్ రోడ్, భవానీపురం, విజయవాడ-520012. **2) శ్రీమతి మట్టా జయలక్ష్మి,** భర్త: మట్టా శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ నెం.సి05, ఫ్లాట్ నెం.ఎఫ్08, మొదటి అంతస్తు, YSR జగనన్న నగర్, జక్కంపూడి గ్రామం, విజయవాడ రూరల్. **3) సూపరింటెంట్, సర్కిల్-3 (రెవెన్యూ),** విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ. **4) జోనల్ కమీషనర్,** సర్కిల్-11, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ.
స్థిరాస్తి వివరములు: షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా రిజిస్ట్రేషన్, నున్న సబ్-రిజిస్ట్రేషన్, విజయవాడ రూరల్, జక్కంపూడి గ్రామంలో మున్సిపల్ కార్పొరేషన్ సర్వే నెం. 268/1, 88/2లో గల ఎకరం 31.76 సెంట్ల భూమి. షెడ్యూల్-బి: వైడ్ రిజిస్టర్ సేల్ డీడ్ నెం. 6891/2022 ప్రకారం: జక్కంపూడి గ్రామం, PMAY(U)-YSR జగనన్న నగర్, సర్వే నెం. 268/1, 88/2 లో 430 చ.గ.ల (కామన్ ఏరియాలో కొంత భాగం), బ్లాక్ నెం. సి05, 1వ అంతస్తులో మొత్తం 704 చ॥గ॥ల బ్లాక్ స్థలంలో 22 చ॥గ॥ల అవిభాజ్య వాటా గల భూమిలో గల ఫ్లాట్ నెం.ఎఫ్08 ఈ దిగువ హద్దులలో **సి05 బ్లాక్ హద్దులు: తూర్పు:** 9 యం వైడ్ రోడ్, **దక్షిణం:** బ్లాక్ నెం. సి09, **పడమర:** బ్లాక్ నెం. సి06, **ఉత్తరం:** ఓపెన్ ఏరియా. **1వ అంతస్తులోని ఫ్లాట్ నెం.ఎఫ్08 కు హద్దులు: తూర్పు:** కారిడార్, **దక్షిణం:** సి5-ఎఫ్7 ఫ్లాట్, **పడమర:** ఓపెన్ టూ స్కై, **ఉత్తరం:** మెట్లు.
సౌకర్యం-టిడ్కో-హెచ్.ఎల్, బకాయి: రూ.4,80,556.25 పై, NPA Date: 10-04-2024, **ది.08-10-2024.**

అమ్మ / అయ్యా.
విషయం: సెక్షన్ 13(2) కింద నోటీసు సెక్యూరటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(3)తో చదవబడింది
మీరు రుణగ్రహీతలు బెంజ్ సర్కిల్ శాఖ వారి నుండి పైన చెప్పబడిన రుణ సౌకర్యములను పొందియున్నారు. మీరు బకాయిలు/ వాయిదాలు/వడ్డీలు చెల్లించడంలో విఫలం అయినందున ఆర్.బి.ఐ మార్గదర్శకాల ప్రకారం మీ ఖాతాను నిరర్థక ఆస్తిగా పరిగణించబడినది.
తనఖాదారులు వాళ్ళ యొక్క డాక్యుమెంట్స్ పై సంతకం చేసియున్నారు. కావల్సిన రుణ పత్రాలను సదరు ఆస్తులపై సంతకం చేసినారు. సెక్షన్ 13(13) చట్టం కింద మీరు ఈ నోటీసును అందుకున్న దగ్గర నుండి బ్యాంకుకు సమాచారం లేకుండా అమ్మకము కాని మరి ఏ ఇతర చర్య కాని పాల్గొన రాదు. సెక్షన్ 13(8) SARFAESI చట్టం కింద సమయములో స్పందించినట్లు అయితే మీ ఆస్తులను విడిపించుకున్నే హక్కు కలదు.

సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

విద్యుత్ భారాలపై సిపిఎం నిరసన గళం

గన్నవరంలో...

గుడ్లవల్లేరులో...

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : విద్యుత్ ట్రూప్ చార్జీల పేరుతో కూటమి ప్రభుత్వం ప్రజలపై రూ. 8114కోట్లు భారాలు వేయటాన్ని నిరసిస్తూ సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కోనేరు సెంటర్లో మురుగు నీటిలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం కష్ణాజిల్లా కార్యదర్శి వై. నరసింహారావు మాట్లా డుతూ విద్యుత్తు ట్రూఅప్, సర్దుబాటు చార్జీల పేరుతో కూటమి ప్రభుత్వం వేసిన బారాలను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఏపీ మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లాటి శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు,జిల్లా ఉపాధ్య క్షులు కె.వి. గోపాలరావు, సిపిఎం నగర కార్యదర్శి బూర. సుబ్రహ్మణ్యం, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ రాజేష్ , పార్టీ సీనియర్ నాయకులు, సభ్యులు కొడాలి శర్మ, టి చంద్రపాల్, సి హెచ్ జయ రావు, ఎండి యూనస్, కెవిపిఎస్ పట్టణ అధ్యక్షులు ఎం.ఏ.బెనర్జీ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** విద్యుత్ బారాలు తగ్గించాలని గన్నవరం విద్యుత్ సబ్ స్టేషన్ దగ్గర సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా జరిగింది. ఈ ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్ళం వెంకటేశ్వరరావు మాట్లాడారు. సిపిఎం మండల నాయకులు బడుగు మరియదాసు, కళ్ళం రాంబాబు, బెజవాడ తాతబ్బాయి, సూరగాని సాంబశివరావు, మిరప నాగేశ్వరావు, అదేవిధంగా సిపిఎం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి గుడ్లవల్లేరు :** మండలంలోని వడ్డమన్నాడు గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిపిఎం మండల బాధ్యులు బి.వి శ్రీనివాస్ మాట్లాడారు. సిపిఎం సానుభూతిపరులు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కటికల యాకోబు, ఉపాధ్యక్షులు మోటపర్తి రేణుకారవు, సభ్యులు కటికల కొండయ్య, పి బాలమ్మ, చిలకా సరోజిని పాల్గొ న్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** గుడివాడలో సిపిఎం ఆధ్వర్యంలో ఏలూరు రోడ్‌లోని సబ్ స్టేషన్ దగ్గర నిర్వహించిన నిరసనలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి, పట్టణ టౌన్ కమిటీ సభ్యులు పి రజిని పాల్గొన్నారు.

ముందుకు వచ్చిన సముద్రం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం మండలంలోని మంగినపూడి బీచ్‌లో సముద్రపు నీరు ముందుకు రావడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. వాయుగుండం ప్రభావంతో వాతావరణ పరిస్థితుల దృష్ట్యా గత మూడు రోజులుగా సముద్రపు నీరు తీరం వైపు కొన్ని మీటర్లు ముందుకు వచ్చింది. ఒడ్డున వున్న దుకాణాలు,చిరు వ్యాపారులు నిర్వహించే ప్రదేశాల వరకు నీరు రావడంతో వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మున్సిపల్ ఉపాధ్యాయుల ధర్నా

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్రంలో మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారించాలని లేదంటే సచివాలయం ముట్టడికి వెనుకాడబోమని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె ఏ.ఉమమహేశ్వరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కోరుతూ దశల వారీ పోరాట కార్యక్రమంలో భాగంగా, జిల్లా కమిటీ నిర్ణయం మేరకు శుక్రవారం యుటిఎఫ్ కృష్ణా జిల్లా శాఖ ఆధ్వర్యంలో కలక్టరేట్ ధర్నా చౌక్ లో ధర్నా నిర్వహించారు. ధర్నా శిబిరాన్ని ప్రారం భించిన రాష్ట్ర కార్యదర్శి కె. ఎ. ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ దీర్ఘకాలంగా అపరిష్కతంగా ఉన్నా మున్సిపల్ ఉపాధ్యాయుల సస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని లేదంటే రాష్ట్ర స్థాయిలో ఉద్యమం తీవ్రతరం చేస్తామని అప్పటికి ప్రభుత్వం స్పందించకుంటే విద్యాశాఖ డైరెక్టరెట్, సచివాలయం ముట్టడికి కూడా వెనుకాడబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం జిల్లా విద్యాశాఖాధికారి తాహెరా సుల్తానాకు వినతి పత్రం అందజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జె. లెనిన్ బాబు, జిల్లా గౌరవాధ్యక్షులు ఎన్. ప్రభాకరరావు, సహాయాధ్యక్షులు ఎం.డి. షౌకత్ హుస్సైన్ , జిల్లా కార్యదర్శి ఎం. వరప్రసాద్ పాల్గొన్నారు.

యువ సంఘం ప్రవేశానికి దరఖాస్తులు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ (ఈబీఎస్బీ) కార్యక్రమం కింద విద్యా మంత్రిత్వ శాఖ ప్రారంభించిన ప్రత్యేక కార్యక్రమం అయిన యువ సంఘంలో పాల్గొనడానికి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్టు అని విద్యా మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారి కె.రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమం ద్వారా భారతదేశం అంతటా వేలాది మంది యువతకు తమ రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహించే అవకాశం కలుగుతుందన్నారు. ఇది యువసంఘం 5వ దశ అన్నారు. ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్‌లు 21 అక్టోబర్, 2024 వరకు తెరిచి ఉంటాయని, 18-30 సంవత్సరాల వయస్సు కలిగి, ఆసక్తి గల అభ్యర్థులు, ప్రధానంగా విద్యార్థులు, ఎన్‌ఎస్‌ఎస్/ఎన్ వైకెఎస్ వాలంటీర్లు, ఉపాధి/స్వయం ఉపాధి పొందిన వ్యక్తులు గడువు కంటే ముందే యువ సంఘం పోర్టల్ ద్వారా నమోదు చేసుకోవచ్చన్నారు.

ఉచిత ఇసుక హామీని అమలు చేయాలి

ప్రజాశక్తి - విజయవాడ : భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై ఈ నెల 22న సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యేకు సామూహిక వినతి పత్రం ఇచ్చే కార్యక్రమంలో కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు సెంట్రల్ సిటీ నాయకులు ఎం.బాబూరావు కోరారు. ఉచిత ఇసుక హామీని వెంటనే అమలు చేయాలని, భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పని చేయించి, పథకాలు అమలు చేయాలని, భవన నిర్మాణ కార్మికులకు పని కల్పించాలని, వరదల వల్ల ఉపాధి కోల్పోయిన కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా భృతి చెల్లించాలని కోరుతూ కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు)సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో సింగ్ నగర్ కృష్ణ హోటల్ సెంటర్లో శుక్రవారం ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సెంట్రల్ సిటీ నాయకులు ఎన్.పవన్, రామకృష్ణ పాల్గొన్నారు.

వరద బాధితులకు సాయం అందజేయాలి

ప్రజాశక్తి - విజయవాడ : వరద బాధితులను ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పకుండా వెంటనే ఆర్థిక సహాయం అందించాలని సిపిఎం సెంట్రల్ సిటీ కమిటీ నాయకులు చింతల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. నగరంలోని 61 డివిజన్ శాంతినగర్‌లో సిపిఎం నాయకులు శుక్రవారం పర్యటించి, వరద బాధితుల సమస్యలు, వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వి.మహేష్, ఏ.లీలా సాగర్.పాల్గొన్నారు.

వాహనాలు తనిఖీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: జగ్గయ్యపేట సిఐ జానకి రామయ్య ఆదేశాల మేరకు జగ్గయ్యపేట పట్టణంలోని ప్రధాన కూడలిలో ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాసరావు మరియు సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించారు. సరైన పత్రాలు లేని ద్విచక్ర వాహనాల కు ఛలానాలను విధించడం, ద్విచక్ర వాహన దారులు లైసెన్స్, వెహికల్ పత్రాలను అన్నింటిని కలిగి ఉండాలని అన్నారు.

50వ డివిజన్లో వియంసి అధికారుల పరిశీలన

ప్రజాశకి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గంలోని 50వ డివిజన్‌లోని పలు ప్రాంతాలను వియంసి అధికారులు స్థానిక కార్పొరేటర్ బోయి సత్యబాబుతో కలిసి శుక్రవారం పరిశీలన చేశారు. ఇటీవల కార్పొరేటర్ సత్యబాబు వియంసి కమిషనర్‌కు ఇచ్చిన వినతి పత్రంపై శుక్రవారం వియంసి ఎస్సీ ఈఈ టీఎస్పీ వీధి రోడ్డు, జడ పాపయ్య వీధి, మహంతీపురం తదితర ప్రాంతాలను పరిశీలించారు.

పాత రాజరాజేశ్వరిపేటలో ఇళ్ల తొలగింపు ఆపాలి : సిపిఎం

విజయవాడ : రైల్వే శాఖ పోలీస్ వారు పాత రాజేశ్వరి పేట రైల్వే స్థలం 15 రోజుల్లో ఖాళీ చేయాలనడం ప్రజలను ఆందోళనకు గురించేసిందని సిపిఎం నగర కమిటీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. శు క్రవారం ప్రాంతంలో సిపిఎం బందం పర్యటించింది. ఈ సందర్భంగా సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి బోయి సత్యబాబు మాట్లాడుతూ పేదలకు పక్కా ఇల్లు ఇస్తామని మాటిచ్చి ప్రభుత్వాలు కష్టపడి కట్టుకున్న ఇల్లు తొలగిస్తామని భయభ్రాంతులకు గురి చేయడం తగదన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఎన్‌డిఎ ప్రభుత్వం ఈ ప్రాంతంలో ఉన్న 500 కుటుంబాలకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిరసన ర్యాలీ నిర్వహించారు. సిపిఎం నగర కమిటీ నాయకులు

ఈ నారాయణ టి మల్లేశ్వరరావు శంకర్ రమణ శివ పాల్గొన్నారు.

గల్లంతైన వ్యక్తికోసం గాలిస్తున్న దృశ్యం

ఈతకు వెళ్లి వ్యక్తి గల్లంతు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలంలోని తోట్లవల్లూరు కృష్ణా నాదీ పాయలో శుక్రవారం ఈత కు దిగి గుర్తు తెలియని వ్యక్తి గల్లం తయిన ఘటన చోటు చేసు కుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం కష్ణానది పాయలో ఒక వ్యక్తి ఈతకు దిగి వరద ఉధృతికి కొట్టు కోవడం గమనిం చామని తెలిపారు. వెంటనే స్పందించి పడవలలో లాక్కొచ్చే ప్రయత్నం చేసే లోపే కొట్టుకుపోయాడని తెలిపారు. ఈ విషయాన్ని స్థానికులు రెవెన్యూ పోలీస్ వారికి సమాచారం అందించడం వల్ల పడవలలో గల్లంతైన వ్యక్తి కోసం గాలిస్తున్నామని పోలీసు, రెవెన్యూ అధికారులు తెలిపారు. గల్లంతయిన వ్యక్తి ఏ ప్రాంతం వ్యక్తి అనేది ఆచూకీ తెలియలేదని తెలిపారు.

డ్రోన్ షో ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అక్టోబర్ 22న సాయంత్రం పున్నమి ఘాట్, బబ్బురి గ్రౌండ్స్‌లో 5వేల డ్రోన్లతో జరిగే డ్రోన్ షో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఇంచార్జ్ నిధి మీనా, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర, సబ్ కలెక్టర్ కె.చైతన్య శుక్రవారం ఉదయం పరిశీలించారు. డ్రోన్ షోకు అవసరమయ్యే ఏర్పాట్లను మ్యాప్ ద్వారా హాజరయ్యే ప్రముఖులకు, ప్రజలకు కనులకు పండగ చేసే డ్రోన్ షోకు, పటిష్టమైన ఏర్పాట్లు చేసేటట్టు చర్చించారు. ఈ పర్యటనలో చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇంచార్జ్ డాక్టర్ సురేష్ బాబు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే బేగ్, డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, సూపరిండెంటింగ్ ఇంజనీర్ (వర్క్స్) పి సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ యస్ ఎన్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల దినోత్సవ ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశకి - విజయవాడ : విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శు క్రవారం ఇందిరా గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం ఎంజీ రోడ్డులో పర్యటించి పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించారు. అక్టోబర్ 21న వేడుకల ఏర్పాట్లకు అవసరమైన పార్కింగ్, గ్రౌండ్ అరేంజ్మెంట్స్, పెరేడ్ మార్కింగ్ ట్రాక్స్, త్రాగునీటి సరఫరా, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాట్లను పరిశీలించారు. వేడుకలకు ఎటువంటి అంతరాయం కలగకుండా చూసుకునేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్స్ డి చంద్రశేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, టి శ్రీనివాస్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇంచార్జ్ డాక్టర్ సురేష్ బాబు, ఇంజనీరింగ్ శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను విస్మరించిన కూటమి ప్రభుత్వం : జడ్‌పిటిసి

ప్రజాశక్తి - ఎ.కొండూరు : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను, సూపర్ సిక్స్ పథకాలను విస్మరించి, అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని జడ్ పి టి సి సభ్యులు భూక్యా గనియా విమర్శించారు. శుక్రవారం ఎ.కొండూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశం హాలులో ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మద్యం షాపులను అధికార పార్టీ చెందిన, నాయకులు బినామీ పేర్లతో దక్కించుకొని సిండికేట్లుగా మారి అధిక ధరలకు విక్రయిస్తూ మందుబాబుల జేబులకు చిల్లులు పెడుతున్నారన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలోనే కృష్ణా జలాల సరఫరా పథకం మంజూరయిందని, గ్రాంట్ విడుదలలో జాప్యం వల్ల నిర్మాణ పనులు ఆగిపోయాయన్నారు. ప్రభుత్వం మారడం వల్ల కృష్ణా జలాల సరఫరా పథకాన్ని అమల్లోకి తీసుకొచ్చి గ్రామీణ ప్రాంతాల్లో పైప్‌లైన్ నిర్మాణ పనులు చేపట్టారని, ఆ పథకం తమ ప్రభుత్వం హయాంలోనే జరిగిందని ఎన్డీఏ కూటమి నాయకులు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఎంపిపి నాగలక్ష్మి మాట్లాడుతూ మండలాభివృద్ధికి, అధికారులు, ప్రజాప్రతినిధులు, కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. ఎంపిడిఒ హరిప్రియ మాట్లాడుతూ సమావే శానికి గైర్హాజరైన వివిధ శాఖలకు చెందిన అధికా రులకు షోకాజ్ నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఇఒపిఆర్‌డి సత్యవతి, పంచా యతీ రాజ్ ఎఇ లక్ష్మి, ఎంఇఒ ఎం.రాజశేఖర్, ఎంఇఒ 2 ఇఎల్‌సి కేశవరావు, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

రెజ్లింగ్‌కి కెబిఎన్ విద్యార్థి

ప్రజాశకి - వన్‌టౌన్ : ఇటీవల ఎన్టీఆర్ డిస్ట్రిక్ట్ నున్నలో జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్ -19 బాలుర రెజ్లింగ్ పోటీలో తమ కళాశాల విద్యార్థులు ఎం. లక్ష్మీనారాయణ, ఎం. బంగారు రెడ్డి, సీనియర్ సి ఎస్ ఈ విభాగానికి చెందిన తమ కళాశాల విద్యార్థులు ఈ పోటీల్లో సత్తా చాటి ఎం లక్ష్మీనారాయణ గోల్డ్ మెడల్ సాధించగా ఎం. బంగారు రెడ్డి బ్రాంచ్మెడల్ సాధించడం జరిగింది. అంతేకాకుండా ఎం. లక్ష్మీనారాయణ ఈనెల 23 నుంచి ఉత్తరప్రదేశ్‌లో జరగబోయే జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపిక అయ్యాడని ఎస్‌కెపివివి హిందూ హైస్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి. నారాయణరావు తెలియజేశారు. తమ కళాశాల క్రీడల్లో అత్యున్నత స్థానాన్ని అలంకరించిందని కళాశాల యాజమాన్యం చదువుతోపాటు క్రీడలకు ఉన్నత స్థానాన్ని కల్పిస్తుందని తెలియజేశారు. విద్యార్థులని కళాశాల వ్యాయామ విభాగాధిపతి డి హేమచంద్ర రావుని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. కష్ణవేణి మరియు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. విజయ్ బాబు, అధ్యాపకులు అభినందించారు.

వరద నీటిని తోడించాలి

ప్రజాశక్తి - విజయవాడ : వాంబే కాలనీ 60వ డివిజన్‌లో పది ఎకరాల రైల్వే స్థలం 2 నెలలుగా వరద నీటితో నిండిపోయిందని సిపిఎం సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు కె.దుర్గారావు అన్నారు. తరుచూ కురుస్తున్న వర్షపు నీటితో మోకాళ్ళ లోతు పైనే నీరు నిలిచి దోమలు విపరీతంగా పెరిగిపోయి దుర్వాసనతో చుట్టుపక్కల ఇళ్లల్లో ఉండలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. రైల్వే స్థలంలో ఉన్న మురుగునీటిని వెంటనే తోడించి, ప్రజలు విషజ్వరాల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ సిపిఎం సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో నీరు నిల్వ ఉన్న రైల్వే గ్రౌండ్‌ను నాయకులు శుక్రవారం పరిశీలించి, నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. దుర్గారావు మాట్లాడుతూ ఇప్పటికైనా అధికారులు చర్యలు చేపట్టి మురికి నీరుని తొలగించాలని కోరారు. నగర కమిటీ సభ్యులు ఎస్.కె పీరు సాహెబ్, స్థానిక నాయకులు వై.సూరప్పుడు, కె.రంగస్వామి మహిళా సంఘం నాయకురాలు డి.రజిని పాల్గొన్నారు.



ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.

కలలా దూరమైన జ్యోత్స్న

అకాలంగా మనల్నందరినీ వదిలి వెళ్ళిన జ్యోత్స్న అందరికీ ఆవేదనను మిగిల్చింది. రాజేంద్రప్రసాద్ గారికి పూడ్చ లేనిలోటు. ఆనందంగా, సృజనాత్మకంగా ఆత్మీయులకు తలలో నాల్కలా జీవితాన్ని అల్లుకుంది. ఆ అల్లుకున్న పొదరిల్లు తుపాన్‌కు కూలి పోయినట్లైంది.

నేను, జ్యోత్స్న, పురాణం రమ, బాల, పుణ్యవతి గారు తదితర 10 మంది అమ్మాయిలం ఉరకలెత్తే ఉత్సాహంతో లేడి పిల్లల్లా చెంగున గంతులేసే వయస్సులో ఎస్ఎఫ్ఐ మహాసభలకు హాజరైన తొలి పరిచయం. సిపిఎం అఖిల భారత మహాసభ సందర్భంగా 10 రోజులపాటు విజయవాడ క్షేత్రయ్య కళాక్షేత్రంలో వాలంటీర్లుగా పనిచేశాం. లక్ష్మీ సెహగల్, గోదావరి పరులేకర్లను చూడటం, వారి రోమాంచిత గాథలు వినడం, మాకినేని బసవపున్నయ్య, సుందరయ్య గారి లాంటి అగ్రనాయకుల కనుసన్నల్లో తొలి పాఠాలను ఆలకిస్తూ ఉత్తేజం పొందాం. మా వంతు బాధ్యతలతో నిర్వహణలో భాగస్వాములుమయ్యాము. ఆశయాలకు మరింత బలంగా అంకితం అయిన జ్ఞాపకాలు.

రాష్ట్ర విభజన తర్వాత నేను విజయవాడ వచ్చాక మేము కలిసి పనిచేసే అవకాశం వచ్చింది. ఎస్ఎఫ్ఐ నుండి రిలీవ్ అయ్యాక గుంటూరు జిల్లాలో నేను మహిళా సంఘం బాధ్యతల్లోకి వచ్చాను. జ్యోత్స్న విజయవాడలో మహిళా సంఘంలో, శ్రామిక మహిళా సంఘంలో పనిచేసింది. ఆనాడు మహిళా సంఘం సభ్యత్వం పావలా. ఇంటింటికీ తిరిగి మహిళలను ఒప్పించి సభ్యత్వాలు చేర్పించేవాళ్ళం. మహిళా హక్కులపై చైతన్యం పెరుగుతున్న కాలం. మధుర అత్యాచారం, రమీజాబీ, షకీలాలపై అత్యాచారాలతో భారీ ఉద్యమాలు జరిగాయి. చట్టంలో ఓ పెద్ద మార్పు. కలిసి పోరాడాదామన్న స్ఫూర్తి. ఆ వెనువెంటనే రూప్ కన్వర్ సతి సహగమనం. బలమైన ఉద్యమాల ప్రభావం భవిష్యత్తు గమనం రూప కల్పనకు దోహదమైంది.

మైగ్రేన్ కారణంగా ఉద్యమంలో వెనుకకు తగ్గినా ఏనాడూ ఇనాక్టివ్‌గా లేదు. ఆతర్వాత లా పూర్తి చేసింది. ఆఫీస్ నిర్వహణలో భాగస్వామి అయ్యింది. ఇంటి నిర్వహణలో అందరి అవసరాలను గుర్తించి అందుకోవడంలో ఏ లోటూ రాకుండా చూసుకున్న నేర్పరి.

విజయవాడ నగరంలో మహిళల్లో చొరవను ఆత్మ విశ్వాసాన్ని పెంచడానికి మహిళా మేధావుల వేదిక తరుణీ తరంగాలు ఏర్పడినప్పుడు మైగ్రేన్ కారణంగా అంత చురుగ్గా చేయలేను రమా అని అన్నది. కాదు ఏమి చేయగలిగితే అది చేయవచ్చని నచ్చచెప్పాకనే సిద్ధమైంది. బాధ్యత స్వీకరించాక తరుణీ తరంగాల వేదికను రెండు సంవత్సరాలు అంతా తానై నిర్వహించింది. ఆతర్వాత సేఫ్ ప్రారంభానికి పూనుకుంది. అమరావతి రాజధాని ఉద్యమంలో చురుకైన పాత్ర నిర్వహించింది. బాలోత్సవ్‌లో ఒక సంవత్సరం ట్యూషన్ సెంటర్ల బాధ్యతనూ భుజాన వేసుకుని మోసింది. దసరా సాంస్కృతిక ఉత్సవాల్లో పేరు పేరునా అందర్నీ భాగస్వాములను చేస్తూ కార్యక్రమం విజయవంతం చేయడంలో కీలకంగా వ్యవహరించింది. దసరా ఉత్సవాలలోనే కలిసి మాట్లాడుకున్నాము. ఈ జ్ఞాపకాల తడి ఆరకుండానే ఆమెను మృత్యువు కబళించడం ఎంత విషాదమో!

ఏపనైనా కళాత్మకంగా, కొంగొత్తగా నిర్వహించడం జ్యోత్స్న ప్రత్యేకత. చెరగని చిరునవ్వుతో అందరితో కలివిడిగా ఉంటూ ఓ పని చేపడితే అంతా తానై నిర్వహించే స్వభావంతో అందరి మన్ననలు పొందగలిగేది. చిన్న మనువడి పెంపకంతో ఇటీవల కొంతకాలం పనిలో ఉండ లేకపోయినా దసరా ఉత్సవాల్లో సంపూర్ణంగా భాగస్వామి అయ్యింది. అంతలో ఈ దుర్ఘటన. అంతమందిలో జ్యోత్స్నని మాత్రమే వెతుక్కుంటూ వచ్చిందా అన్నట్లు. కుటుంబ సభ్యులను మరీ ముఖ్యంగా రాజేంద్ర గారిని ఏమని ఓదార్చాలి!

మోటూరు ఉదయం గారి పెంపకం, ఉద్యమ సహవాసంతో అభ్యుదయ, వామపక్ష భావజాలంతో కషి చేసిన జ్యోత్స్నకు జోహార్లు. ఆమె చురుకుదనాన్ని, అభ్యుదయ ఆలోచనా స్రవంతిని పొదివి పట్టుకుని ముందుకు సాగడమే జ్యోత్స్నకు మనమివ్వగలిగే నివాళి.

- డి.రమాదేవి,
సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు.

గుళ్లపల్లి జ్యోత్స్న ప్రత్యేకం

జ్ఞాపకమై...

కాలం కాటు వేసెనా
అయ్యో...
స్నేహ గీతం మూగబోయెనా
వినోద విహారాల దారిలో
వెలుగు వెన్నెల నవ్వులపై
చీకటి ముసురుకొనెనా

జ్ఞాపకమై నిలిచిపోయావా జ్యోత్స్నా
అమరమై వెలుగొందేవు మా మదిలోన

విద్యార్థి ఉద్యమం తీర్చిదిద్దిన చైతన్యమా
తరుణుల సంఘటిత ఉత్తుంగ తరంగమా
"జ్ఞాపకమై"

సరోజినమ్మ ఒడిలో వీరగాథలు వింటూ
ఎంహెచ్ ఉదయం అడుగుజాడల్లో
మహిళా ఉద్యమ పతాక చేపట్టి
న్యాయ పోరాటంలో
రాజేంద్రుని కుడిభుజమై "జ్ఞాపకమై"

మద్యం మహమ్మారిపై
పిడికిలెత్తి పరుగులెత్తి
నిర్భాగ్యుల హక్కుల కోసం
నినదించే మహిళల గళమై
ఉచిత న్యాయ సేవలతో
అభాగ్యులకు ఆలంబనగ నిలిచి
"జ్ఞాపకమై"

అమరావతి బాలోత్సవంలో
చిరుమువ్వల సవ్వడి నీవై
తరుణీతరంగాలతో
ఔత్సాహికులకు ప్రోత్సాహినివై
స్ఫూర్తి వచనాలతో
అతివలను కదిలించి ఆత్మస్థైర్యం నింపి
"జ్ఞాపకమై"

చేయి చేయి కలిపితే
సాధ్యం కానిది లేనేలేదని
చెడును దునుమాడి
మంచికోసమె కదలాలని
యువతను ఉత్తేజపరిచి
కొత్త కళకు సంబరంగ శ్రీకారం చుట్టి
"జ్ఞాపకమై"

వామపక్షమె నీ తల్లి వేరు
అభ్యుదయం నీ ఇంటి పేరు
సృజన నిండిన ఆలోచనల తీరు
రాజీపడని దారిలో సాగే నీ పోరు
కొనసాగిస్తాం నీ స్ఫూర్తితో జ్యోత్స్నా
సాంస్కృతికోద్యమ దీప్తి ఇదే మా ప్రతిన...
ఇదే మా ప్రతిన

కవికాలమ్

- పద్మ వడ్లమూడి



మహిళల్లో చైతన్యానికి దిక్సూచి

అక్టోబరు 8న రాజస్థాన్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో గుళ్లపల్లి జ్యోత్స్న హఠాన్మరణం పొందారన్న వార్త అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ వార్త అబద్ధమైతే బాగుం డునని అందరూ కోరుకున్నారు. ఆమె మరణం ప్రముఖ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్‌కు, వారి కుటుంబ సభ్యులకే గాక మహిళల హక్కుల కోసం కృషి చేస్తున్న వారికి, సమాజ సేవకులకు తీరని లోటు. విజయవాడ సీతారామపురంలోని ఆమె నివాసానికి మూడు రోజులపాటు అనేక రంగాలకు చెందిన వేలాది మంది ఆమె భౌతికకాయాన్ని సందర్శించి అశ్రునివాళు లర్పించారు.

ఆమె బహుముఖ ప్రజ్ఞాశాలి. మేధాసంపత్తి, పట్టుదల, క్రియాశీలత కలిగిన వ్యక్తి. ఏ పనినీ వాయిదా వేయకుండా స్పందించి, కార్యాచరణలోకి దిగటం ఆమె లక్షణం. పని పూర్తయ్యేవరకు నిద్రపోని మనస్తత్వం.

గతంలో విద్యార్థి ఉద్యమంలో చురుకైన కార్యకర్త. 2017 నుండి బాలలు, యువతులు, మహిళలకు సంబంధించి విద్యా సంస్థల్లో ఆమె చేసిన కృషి అద్వితీయం. విజయవాడలో అమరావతి బాలోత్సవం కార్యదర్శిగా నిర్వహణ బృందంలో ముఖ్యమైన వ్యక్తిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2017 నుండి 2023 మధ్య జరిగిన 6 బాలోత్సవాలలో ప్రముఖ పాత్ర పోషించారు. బాలలకు ఆట పాటలతో కూడిన విద్య, సామాజిక దృక్పథం అలవర్చడం బాలోత్సవాల లక్ష్యం. దానికనుగుణంగా ఒక థీమ్‌ని ఎంపిక చేసి సదస్సులు నిర్వహించడం, వాటిపై మాట్లాడగలిగిన మేధావులను ఎంపిక చేయడం ఆమె బాధ్యతగా తీసుకునేవారు. కళాశాలల నుండి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను సమీకరించి అన్ని విభాగాలకు కేటాయించి సమన్వయం చేసేవారు.

సైన్స్ లేనిదే ప్రగతి లేదు. బాలల్లో సృజనాత్మకతనూ, ఆలోచనాశక్తిని పెంపొందిచాలని 2019 ఆగస్టు 29, 30 31 తేదీల్లో ఎస్ఆర్ఆర్ కళాశాలలో సైన్స్ ఫేర్ నిర్వహించి విజయవంతం చేయడంలో జ్యోత్స్న ప్రముఖ పాత్ర పోషించారు. ఈ ఫేర్‌కు 186 ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు, పాఠశాలల నుండి 305 ప్రాజెక్టులు వచ్చాయి. మూడు రోజుల్లో 11 వేల మంది విద్యార్థులు, టీచర్లు, తల్లిదండ్రులు తిలకించారు. మీట్ ది సైంటిస్ట్స్ పేరుతో ప్రముఖ శాస్త్రవేత్తలం దరినీ భాగస్వాములను చేశారు. దీని ద్వారా అమరావతి బాలోత్సవం కమిటీకి పెద్ద పేరు, గుర్తింపు వచ్చాయి.

బాలోత్సవాలు జరుపుతున్న క్రమంలో కళాశాలల విద్యార్థినీ విద్యార్థుల నుండి మేధావులను తయారు చేయాలనే లక్ష్యంతో 'యంగ్ బ్రెయిన్స్' వేదికను జ్యోత్స్న ఏర్పాటు చేశారు. కొండపల్లి ఖిల్లాకు ట్రెక్కింగ్ నిర్వహించారు. వారిలోని ప్రతిభా పాటవాలను వ్యక్తీకరించడానికి ఎక్స్‌ప్లోర్ 2К19 పేరుతో కళాశాల విద్యార్థులతో ఎంబి విజ్ఞాన కేంద్రంలో 400 మందితో పోటీలు నిర్వహించారు.

ట్యూషన్ సెంటర్లు

అన్నదానం ఆకలిని తీర్చగలిగితే, అక్షర దానం అజ్ఞానాన్ని తొలగిస్తుందన్నారు డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్. దీనిని సార్థకం చేయడానికి పేదలు నివసించే ప్రాంతాలలో బాలలకు విద్యాభివృద్ధే లక్ష్యంగా సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు ట్యూషన్ సెంటర్లు ఏర్పాటయ్యాయి. 2017-18లో విజయవాడ పరిసరాల్లో 7 సెంటర్లతో ప్రారంభమై 2019-20 సంవత్సరానికి 28 సెంటర్లకు విస్తరించాయి. వీటికి అమరావతి బాలోత్సవం సెంటర్లు ఎ.బి.సి అని నామకరణం చేసింది. జ్యోత్స్న కన్వీనర్‌గా పనిచేశారు. దీని ప్రారంభోత్సవ సభలో 700 మంది బాలబాలికలు పాల్గొన్నారు. 38 అంశాలపై 300 మంది 5 గంటల పాటు సాంస్కృతిక ప్రదర్శనలు ఇవ్వడం విశేషం. ఈ ప్రణాళిక, కృషిలో ఆమెది ప్రధాన పాత్ర. 2019 వేసవిలో 15 రోజులపాటు 178 మందికి 28 విద్యా, సాంస్కృతిక అంశాలపై ఆమె స్వయంగా శిక్షణా శిబిరం నిర్వహించారు.

బాలోత్సవాలలో బాలలు పెద్ద సంఖ్యలో పాల్గొం టున్న అనుభవం చూసిన తర్వాత కళాశాలల విద్యార్థినులు, మహిళలతో తరుణీతరంగాల వేదిక ఏర్పాటైంది. ఈ సంస్థకు ప్రధాన కార్యదర్శి బాధ్యత జ్యోత్స్న తీసుకున్నారు. ప్రత్యేకంగా 8 చర్చావేదికల ద్వారా మహిళల పట్ల సమాజంలో 163 రకాల వివక్షలు కొనసాగుతున్నట్లు వెలుగులోకి వచ్చాయి. మహిళా సాధికారిత సాధనకు చాలా మంది ఉపన్యాసాలు వరకే పరిమితమవుతారు. అయితే జ్యోత్స్న వివిధ జీవన రంగాలలో నిష్ణాతులు, మేధావులైన మహిళా నాయకులు 20 మందిని ఎంపిక చేసి మూడు నిముషాల్లో ఆ రంగాల్లో అసమానతలపై ఉపన్యాసాలు ఏర్పాటు చేయించారు. ఇదో గొప్ప ప్రక్రియ

సేఫ్ ఏర్పాటు

మహిళా సాధికారత సాధనకు సేఫ్ (స్టెప్ ఎ హెడ్ ఫర్ ఈక్వాలిటీ) పేరుతో ఆమె ఈ సంస్థను ఏర్పాటు చేశారు. సేఫ్ తరుపున డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్, ఇంజనీరింగ్, నర్సింగ్, ఫార్మాస్యూటికల్ కళాశాలల్లో అనేక చర్చావేదికలు, సెమినార్లు నడిపారు. ఈ కార్యక్రమంలో 12 కళాశాలల ప్రిన్సిపాల్స్ ఒకే వేదికపైకి రావడం అరుదు. సేఫ్ వాట్సప్ గ్రూపు ద్వారా మహిళల్లో చైతన్యం పెంచడానికి నిరంతరం చర్చ జరిపేవారు.

దసరా ఉత్సవాలు

సెప్టెంబర్ 26, 27 తేదీల్లో ఎంబి విజ్ఞాన కేంద్రం, 28న సిద్ధార్థ ఆడిటోరియంలో 20 రకాల విద్యా సాంస్కృతిక అంశాలపై 1750 మందితో దసరా సాంస్కృతికోత్సవాలు విజయవంతంగా జరిగాయి. ఈ ఉత్సవాలను విజయవంతం చేయడంలో జ్యోత్స్న అద్వితీయమైన పాత్ర పోషించారు. సమానత్వం, వివక్ష, లైంగిక వేధింపులు, మద్యం, అశ్లీల సాహిత్యం, మూఢనమ్మకాలు లాంటివే కాకుండా, మత సామరస్యం, పర్యావరణం మొదలైన అంశాలపై కార్యక్రమాలు జరిగాయి. ఈ ఉత్సవాల నిర్వహణలో ముఖ్యపాత్ర జ్యోత్స్నదే. ఈ కార్యక్రమాల తర్వాత కేవలం 10 రోజులలో ఆమె మరణించడం ఎవరూ జీర్ణించుకోలేకపోతున్నారు. మహిళల హక్కుల కోసం చివరి వరకు నిలబడిన వారే ధన్యులు. ఆమె కృషి మహిళా లోకానికి దిక్సూచి. ఆమె ఆశయ సాధనకు కృషిచేయడమే ఆమెకు అర్పించే ఘన నివాళి అవుతుంది.

- పిన్నమనేని మురళీకృష్ణ,
కార్యదర్శి, మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం

అమ్మా మాయమ్మ జ్యోష్ణమ్మ

పాడిచేటి పొద్దై కనిపించే అమ్మ మాయమ్మ జ్యోష్ణ,
తల్లి నీకు వందనాలు
మమ్ము విడిచి వెళ్లిన ఉద్యమాల బిడ్డవే

1.విద్యార్థి యువజనలను చైతన్యం చేసేందుకు
మహిళలపై వేధింపులు ఇక చెల్లవు అన్నావు
మైనరు బాలికలను చెరిసేటి ద్రోహులను,
న్యాయ సలహా సంఘాలను నిర్మించిన వనితవు

(2) చిన్ననాటి నుంచే వామపక్ష భావాలను,
నేర్చుకున్న సాహసివి నిబ్బరంగా నడిచితివి,
తరుణీతరంగాలు నడిపినటీ మూర్తివి నీవు,
సేఫ్ సంస్థను నిర్మించి ఎందరినో కాపాడితివి,

(3) నిరంతరం ప్రజల కొరకు ఆలోచన చేస్తివి,
అభ్యుదయ వాదులను ఒక్కచోట చేర్చినావు,
సామాజిక హక్కు కొరకు గల మేతి నిలిచినావు,
మా అమ్మ జ్యోష్ణమ్మ నీ పోరాటం మరువలేము

(4) యువతి యువకులను చైతన్యం చేసేందుకు,
భగత్ సింగ్ భావాలను మా యదలో నింపావు,
దేశ ప్రగతి కోసము దారులెన్నో చూపావు,
అందుకు అందుకు మా అందరి వందనాలు

(5) శ్రామిక జన విముక్తికై అభ్యుదయ వాదిగా
కీర వనితవమ్మ వీరుల కథలెన్నో చెప్పావు,
ఆకాశాన మెరుస్తావే చుక్కల్లో మా కంటికి,
అరుణ అరుణ తేజమా విప్లవాల కెరటమా మా విప్లవ జోహార్లు
అందుకో జోష్ణమ్మ,

జ్యోష్ణమ్మకు జోహార్లు అర్పిస్తూ....

- రచన, స్వరకల్పన
పి.అప్పన్న, ఎన్‌టిఆర్ జిల్లా.

'సేఫ్' అశ్రునివాళి

విద్యార్థి దశ నుండి వివిధ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని, సమాజంలో మహిళల సమానత్వం కోసం సేఫ్ (సమానత్వం కోసం ఒక అడుగు ముందుకు)ను స్థాపించి విద్యార్థులను, యువతులను చైతన్యవంతులుగా చేసేందుకు గుళ్లపల్లి జోత్స్న తన వంతు కృషి చేశారు. ఇటీవలే 'చెడును దునుమాడదాం – మంచిని పెంచుదాం' నినాదంతో దసరా సాంస్కృతిక మహోత్సవాలను విజయవంతంగా నిర్వహించారు. సమాజంలో మహిళలకు ఎటువంటి అన్యాయం జరిగినా ముందుండి దానిని ఖండించడం, ఉద్యమాలు చేయడం ఆమె ప్రత్యేకత. ఆమె చేసే ప్రతి కార్యక్రమం ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటాయి. మహిళలను, విద్యార్థులను ఎంతో చైతన్య పరుస్తూ స్త్రీ జాతిని ముందుకు నడిపించిన మానవతా విలువలు కలిగిన గొప్ప స్త్రీ మూర్తి జోత్స్న. రాజస్థాన్లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆమె ఆకస్మిక మృతికి సేఫ్ తరుపున శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

- విజయలక్ష్మి (సేఫ్ ఉపాధ్యక్షులు), జి.వాణి (కార్యదర్శి),
కుమారి, నీరజ, సత్యవతి, శేషారత్నం, రత్నకుమారి,
రమ్య, ప్రీతి, ఉమ, రాధాకుమారి (కమిటీ సభ్యులు)

కృషి, పట్టుదల జ్యోత్స్న సొంతం

నాలుగు దశాబ్దాలకుపైగా కలిసి ఉద్యమంలో పనిచేసిన సహచరిణి జి.జ్యోత్స్న ఆకస్మిక మరణ వార్త అందరి హృదయాలను కలచివేసింది. ఆమె కుటుంబంతో నాకు, నా కుటుంబానికి ఉన్న అనేక జ్ఞాపకాలను మిగిల్చింది. నేను, జ్యోత్స్న 1970వ దశకంలో బాలికలుగా ఉన్నప్పుడు మా అమ్మ సంపర తులశమ్మ, జ్యోత్స్న పెద్దమ్మ సిహెచ్.సరోజిని గార్లు విజయవాడ నగరంలోని కమ్మ హాస్టల్‌లో జరిగిన మహిళా సంఘం రాష్ట్ర క్లాసులు తీసుకెళ్లినప్పుడు తొలిసారిగా కలుసుకున్నాం. నాటి నుండి ఆ స్నేహం అలాగే కొనసాగింది. జ్యోత్స్న విద్యార్థి దశలో ఎస్ఎఫ్ఐలో, నేను మహిళా సంఘంలో చురుకైన కార్యకర్తలుగా పనిచేసేవారం. జ్యోత్స్న చొరవతో కృషి చేసేది, తన ప్రత్యేకతను ప్రదర్శించేది. 1982 నుండి మేం మహిళా ఉద్యమంలోనూ, మార్క్సిస్టు పార్టీ మహిళా శాఖలోనూ, పార్టీ విజయవాడ నగర కమిటీ సభ్యులుగానూ ఉన్నాం. మహిళా సంఘం నగర 4వ మహాసభలో ఆమె అధ్యక్షురాలిగా, నేను కార్యదర్శిగా ఎన్నికై మహిళా సంఘం విస్తరణకు కృషి చేశాం. 1982లో వియవాడలో జరిగిన మార్క్సిస్టు పార్టీ 11వ మహాసభకు వాలంటీర్లుగా ఉన్న మేము వేదికపై అగ్ర నేతలకు తోడ్పడేలా పార్టీ అప్పగించిన బాధ్యతను నిర్వహించాం. పార్టీ అఖిల భారత నేతల క్రమశిక్షణ, సామాన్య కార్యకర్తల్లా నేతలు కూడా అందరితో కల్సిపోయిన అనుభవాలను కళ్లారా చూశాం. విజయవాడలో మహిళా సంఘం ఆధ్వర్యంలో కుటుంబ బాధిత మహిళలకు, గృహహింస, వేధింపులకు గురైన మహిళలకు న్యాయపరంగా తోడ్పడేందుకు, సలహాలు, సూచనలు అందించేందుకు మహిళా లీగల్ సెల్‌ను బహుశా రాష్ట్రంలోనే తొలిసారిగా విజయవాడలో కామ్రేడ్స్ మోటూరు ఉదయం, మానికొండ సూర్యావతిగార్ల ప్రోత్సాహంతో ప్రారంభించాం. ఇందుకు జ్యోత్స్న చూపిన చొరవ ప్రత్యేకంగా పేర్కొనదగినది. ఆ అనుభవాలతో రాష్ట్రస్థాయిలో వివిధ ప్రాంతాల్లో రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో లీగల్ సెల్‌లను ఏర్పాటు చేశారు. అవి వేల మంది మహిళలకు ఆసరాగా అవి తోడ్పడ్డాయి, నేటికీ తోడ్పడుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సారా వ్యతిరేక ఉద్యమాన్ని నగరంలో విస్తృత పర్చడానికి, మహిళలను సమీకరించడానికి కృషి జరిగింది. నాటి నుండి మహిళల సమస్యలు, వారి హక్కుల పరిరక్షణకు, మహిళలపై హింసకు వ్యతిరేకంగా జరిగిన అనేక ఉద్యమాల్లో నగరంలో వివిధ మహిళా సంఘాలను, స్వచ్ఛంద సంస్థలను సమీకరించి ఉద్యమించడం, వారందరినీ కలుపుకుపోవడంలో జ్యోత్స్న కృషి, చొరవ ఉంది. మహిళా సమస్యలపై, మహిళా సంఘాల కృషి, పోరాటాలపై ఎగ్జిబిషన్లు, ఛార్టులు తయారు చేసే బాధ్యతను

1982లో విజయవాడలో జరిగిన సిపిఎం 11వ మహాసభకు హాజరైన పార్టీ అగ్రనేతలు సమర్ ముఖర్జీ, బిటి రణదివె, జ్యోతిబసు, మాకినేని బసవపున్నయ్య, హరికిషన్ సింగ్ సూర్జిత్‌లకు వాలంటీర్లుగా సేవలందిస్తున్న జి.జ్యోత్స్న, వి. అరుణ

ఆమెకు అప్పగించినప్పుడు ఎంతో ఓర్పుతో, నైపుణ్యంతో వాటిని తయారు చేసేది. అవి అందర్నీ ఆకర్షించేవి. ఇతర ప్రాంతాల్లో కూడా ప్రదర్శించడానికి తోడ్పడేవి. జ్యోత్స్న కుటుంబంతో మా కుటుంబ అనుబంధం, ఉద్యమ అనుబంధం చివరి వరకూ కొనసాగింది. సిహెచ్.సరోజనమ్మ గారు నగర మహిళా సంఘం అధ్యక్షురాలిగా, బిక్షావతిగారు కార్యదర్శిగా ఉన్న సమయంలో నేను సహాయ కార్యదర్శిగా ఉన్నారు. అప్పుడు వారి అనుభవాలు మాకు ఎంతో తోడ్పడ్డాయి. జ్యోత్స్న భర్త సుంకర రాజేంద్రప్రసాద్, నా జీవిత భాగస్వామి వి.ఉమామహేశ్వరరావు ఇద్దరూ ఎస్ఆర్ఆర్ కళాశాలలో విద్యార్థి దశ నుండే కలిసి పనిచేసేవారు. జ్యోత్స్న అన్న డాక్టర్ సురేంద్రగారు మా కుటుంబ వైద్యులుగా తోడ్పడటం వారి తండ్రి, తల్లిగారితో పంచుకున్న ఆప్యాయతలు జీవితంలో మధుర స్మృతులుగా ఉంటాయి. ఉద్యమంలో పనిచేసినప్పటి నుండి జ్యోత్స్న తన ప్రత్యే కతను ప్రదర్శించేది. అది చివరి వరకూ వివిధ మహిళా, సాంస్కృతిక సంఘాలను కలుపుకుని వేదికలు ఏర్పాటు చేయడంతోపాటు మహిళల్లో చైతన్యాన్ని పురిగొల్పడానికి చేసిన కృషి కొనియాడదగినది. జోత్స్నకు నా తరపున, మా కుటుంబం తరపున ప్రగాఢ సంతాపాన్ని, రాజేంద్ర ప్రసాద్ గారికి, పిల్లలు, కుటుంబ సభ్యులందరికీ ప్రగాడ సానుభూతిని తెలియజేస్తున్నాను. జోహార్ జ్యోత్స్న....

- వి.అరుణ, మహిళా సంఘం విజయవాడ మాజీ కార్యదర్శి,
రాష్ట్ర సహాయ కార్యదర్శి.